GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

# గీతం అడ్మిషన్ల సమాచారం

- గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా ఆంగ్ల భాషా, సాహిత్యాలపై ఎమ్.ఎ. ఇంగ్లీష్ పీజీ కోర్సును నిర్వహిస్తున్నారు. ఎమ్.ఎ.ఇంగ్లీష్ కోర్సుతో పాటు ప్రొఫెషనల్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ ప్రోగ్రామ్, విదేశీ భాషలలో సైతం సర్టిఫికేట్ కోర్సులను స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా నిర్వహిసున్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందడానికి ఆసక్తిగల విద్యార్థులు గీతం విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్‌ను సంప్రదించవచ్చు. అదనపు సమాచారం కోసం అడ్మిషన్ల డైరక్టర్‌ను 9705748318, 7207361878 నంబర్లలలో సంప్రదించవచ్చు.

- గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్బి మరియు బిఎ, ఎల్ఎల్బి కోర్సులలో 2017 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు. అలాగే డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మూడేళ్ల ఎల్ఎల్బి కోర్సులో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2017) లో ర్యాంకు ఆధారంగా ఈ ప్రవేశాలు ఉంటాయి.

- గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో నిర్వహిస్తున్న ఎమ్మెస్సీ అప్లైడ్ మేథ్స్, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, బయో ఇన్ఫర్మేటిక్స్, ఎలక్ట్రానిక్ సైన్స్ కోర్సులతో పాటు ఐదేళ్ల కాల వ్యవధి గల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ కోర్సును మరియు మూడేళ్ల కాల వ్యవధి గల ఎంసిఎ కోర్సును నిర్వహిస్తున్నారు. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో డిగ్రీ కోర్సులుగా బిసిఎ తో పాటు బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్) కోర్సును, బిఎస్సీ కోర్సును నిర్వహిస్తున్నారు. అదనపు సమాచారం కోసం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌ను సంప్రదించవచ్చు.

**తేది: 03-06-2017,**
**విశాఖపట్నం.**

**ఎన్.వి.నరసింహం**
**పత్రికా సంబంధాల అధికారి**

GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

## మడ అడవులపై గీతం'వర్సిటీ పరిశోధనా ప్రాజెక్టు

నవ్యాంధ్ర ప్రదేశ్‌లోని ప్రాంతీయ మడ అడవుపై అధ్యయనం చేయడానికిగాను భారతప్రభుత్వ భూశాస్త్ర మంత్రిత్వశాఖ గీతం విశ్వవిద్యాలయానికి భారీ పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసిందని విశ్వవిద్యాలయం యుజిసి వ్యవహారాల మరియు పరిశోధనా కార్యకలాపాల డైరక్టర్ ప్రొఫెసర్ సి. హెచ్. రామకృష్ణ తెలియజేశారు. గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యట్ ఆఫ్ సైన్స్ మైక్రోబయాలజీ విభాగం ప్రొఫెసర్ ఆర్.జ్ఞానప్రసూన పర్యవేక్షణలో ప్రాంతీయ మడ అడవులలోని నీలి ఆకుపచ్చశైవలాల జీవ వైవిద్యాన్ని అధ్యయనం చేస్తామని పేర్కొన్నారు. మడ అడవుల విస్తరణకు, చిత్తడి నేలలలో జీవావరణ సమతుల్యతకు ఉపయోగపడే దిశగా ఈ పరిశోధనలు నిర్వహిస్తామని వెల్లడించారు. బోధనతో సమాజహితమైన పరిశోధనా ప్రాజెక్టుల నిర్వహణకు గీతం విశ్వవిద్యాలయం ప్రాధాన్యతను ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు పర్యవేక్షకురాలు ప్రొఫెసర్ జ్ఞాన ప్రసూన మాట్లాడుతూ కేంద్ర భూశాస్త్ర మంత్రిత్వశాఖ అప్పగించిన బాధ్యతను సమర్ధంగా నిర్వహిస్తామని, మడ అడవుల ద్వారా కలిగే ప్రయోజనాలను సహితం ప్రాజెక్టు నిర్వహణ సమయంలో ప్రజలకు తెలియజేస్తామన్నారు. కాగా మూడేళ్ళ కాలవ్యవధి గల ఈ 'పరిశోధనా ప్రాజెక్టును సయనోబాక్టేరియల్ బయోడైవర్సిటీ స్టడీస్ ఇన్‌ది రీజనల్ మాంగ్రూవ్స్' పేరిట నిర్వహించనున్నారు. దీని కోసం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో మైక్రోబయాలజీ విభాగం ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పనుంది.

**తేది: 03-06-2017,**
**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం
పత్రికా సంబంధాల అధికారి